తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

ఆదివారం

26 అక్టోబర్ 2025

Follow :



## మరో రెండు రోజుల్లో శ్రీ చైతన్య

# పాఠశాల పునః ప్రారంభం

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (జనంసాక్షి) :**
శేరిలింగంపల్లి మండలం పరిధిలో బర్నింగ్ ఇష్యూ గా మారిన శేరిలింగంపల్లి శ్రీచైతన్య పాఠశాల సీజ్ వ్యవహారము ఓ కొలిక్కి వస్తున్నట్లు కనిపిస్తోంది. గత వారం రోజులుగా ఉన్నతాధికారుల ఆదేశాలపేరుతో శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పాఠశాలను సీజ్ చేయడంతో దాదాపు వెయ్యి మంది విద్యార్థులు ఇంటి వద్దనే ఉంటుండగా వారి చదువులు అటకెక్కిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో విద్యార్థుల భవితవ్యాన్ని భూమికగా చేసుకొని 'జనంసాక్షి' దినపత్రిక విశ్లేషణాత్మక కథనాన్ని ప్రచురించడంతోపాటు ఓవైపు అధికారులను, మరోవైపు విద్యార్థుల తల్లిదండ్రులను సమన్వయం చేసుకుంటూ పాఠశాలను తిరిగి ప్రారంభించడానికి తనవంతు పాత్రను కొనసాగిస్తోంది. ఈ క్రమంలో శనివారం శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం శ్రీనివాసరెడ్డితో 'జనంసాక్షి' ఫోన్ ద్వారా వివరణ కోరగా మరో రెండు రోజుల్లో సమస్య కొలిక్కి రావచ్చని, పాఠశాల తిరిగి ప్రారంభం కావచ్చు అని వెల్లడించారు. దీంతోపాటు శేరిలింగంపల్లి మండలం విద్యాధికారి వెంకటయ్యను సైతం తదుపరి చర్యల నిమిత్తం విచారించగా సోమవారం నుండి పాఠశాలను తిరిగి కొనసాగించడానికి తమవంతు ముమ్మర ప్రయత్నాలు సాగుతున్నాయని... ఎట్టి పరిస్థితులలోనూ పాఠశాల యధావిధిగా కొనసాగేలా తాను బాధ్యత వహించనున్నానని జనంసాక్షికి తెలియజేశారు. శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు సైతం విడతల వారీ గా పాఠశాలకు విచ్చేసి యాజమాన్యంతో గట్టిగా చర్చించడం జరిగిందని, ఫలితం ఆశాజనకంగా ఉన్నట్లు వారు మీడియాకు వెల్లడించారు.



- ఉన్నతాధికారులు చెప్పేనే నేను సీజ్ చేశా..! శేరిలింగంపల్లి ఏసీపి వెంకటరమణ
- ఆందోళనలో తల్లిదండ్రులు.. అధికారుల తీరుపై సర్వత్రా ఆగ్రహావేశం

వారం రోజులుగా ఇంటి వద్దనే విద్యార్థులు

పాఠశాల లేక..

ఇంట్లోనే విద్యార్థులు

అధికారుల దుందుడుకు.. యాజమాన్యం ఉదాసీనత

- వారం రోజులుగా శ్రీ చైతన్య స్కూల్ సీజ్..
- అగమ్యగోచరంగా పిల్లల భవిష్యత్తు

## మైనర్‌పై లైంగిక దాడి నిందితుడి అరెస్ట్



**రాజేంద్రనగర్,అక్టోబర్23(జనంసాక్షి)**
శంషాబాద్ మండలంలోని మద్దూర్ గ్రామానికి చెందిన నవీన్ అనే వ్యక్తి మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన కేసులో నిందుతున్ని అరెస్టు చేశామని శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఫిర్యాదుదారురాలు ఇచ్చిన పిర్యాదుపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుడిని పక్కా సమాచారంతో పాలమాకుల గ్రామంలో అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చారు. అనంతరం అతన్ని జ్యుడీషియల్ రిమాండ్‌కి పంపినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

## జనం బాట కార్యక్రమానికి బయలుదేరిన జిల్లా జాగృతి నేతలు



**మహేశ్వరం,అక్టోబర్25(జనంసాక్షి):**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టిన జాగృతి జనంబాట కార్యక్రమానికి శనివారం రంగారెడ్డి జిల్లా నుంచి జాగృతి నేతలు భారీ ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపడం కోసం జాగృతి అధ్యక్షురాలు కవిత జనం బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా జనాన్ని జాగృతి చేయడం కోసం కవిత జనంబాట కార్యక్రమం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు కోల శ్రీనివాస్,ముస్తఫా,రాముకోటి, బండారి లావణ్య, వర్ష, బాలాజీ ఉదయ్, బాబురావు,రాము యాదవ్,నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

## పార్వతి పరమేశ్వరుడిని దర్శించుకున్న కలెక్టర్

**నవాబుపేట్ అక్టోబర్ 25 (జనంసాక్షి) :** నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో వెలసిన పార్వతి పరమేశ్వరుల స్వాములవారిని శనివారం నాడు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ దర్శించుకుని మొక్కులు తెరుచుకున్నారు. ఆలయ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం యొక్క నిర్మాణాన్ని నిర్మించిన పురాతన విగ్రహాలను మరియు ఆలయాన్ని రూపురేఖలు మార్చాలని పూర్తిగా పార్వతి పరమేశ్వరుని టెంపుల్ ను తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా యొక్క నిర్మాణాన్ని నిర్మించాలని ఆయన అన్నారు. గ్రామంలోని ఉన్న గుడి గోపురాలను నూతనంగా మారుస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం జైన్ మతస్థులకు సంబంధించిన జైన్ పురాతన విగ్రహాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల తాసిల్దార్ బుచ్చయ్య, ఎంపీడీవో అనురాధ,మాజీ



సర్పంచ్ రావు వెంకట్ రెడ్డి, మండల బీఎస్సీఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, మండల కిసాన్ అధ్యక్షుడు గుండాల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాలయ్య, ప్రభాకర్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చంద్రకాంత్, చేవెళ్ల కాంసెన్సీ ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి,ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్లింగం, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# మాకొద్దు ఎస్‌టిపి ప్లాంట్

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన ఉప్పల్ డివిజన్ వాసులు

**ఉప్పల్ అక్టోబర్ 25 ( జనం సాక్షి):** హనుమాన్ ఆలయం ఉప్పల్ భాగాయత్ వెనుక మంజూరైన ఎస్‌టిపి ప్లాంట్ స్థానాన్ని మార్చమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కలవడం జరిగింది. ఈ సందర్భగా వారు ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ భాగయత్‌లోని హనుమాన్ ఆలయం సమీపంలో హైదరాబాద్‌లోని హెచ్‌యండబ్ల్యుఎస్, ఎస్‌బి మంజూరు చేసిన మురుగునీటి శుద్ధి కర్మాగారం (ఎస్‌టిపి) నిర్మాణంపై నాలుగు కాలనీలు 1. కూర్మా నగర్ 2. ఉప్పల్ హిల్స్ 3. లక్ష్మీ నరసింహా నగర్ మరియు 4. సమదాన్ సొసైటీ నివాసితులు తీవ్రమైన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ అలాగే ఈ నాలుగు కాలనీలకు ఈ ప్రదేశం దగ్గరగా ఉంది, ఇక్కడ 1997 నుండి దాదాపు 2,000 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ నివాస మండలంలో ఎస్‌టిపి ఏర్పాటు వల్ల దుర్వాసన వస్తుందని, బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుందని, గాలి, పర్యావరణ కాలుష్యం సంభవిస్తుందని, తద్వారా నివాసితుల ఆరోగ్యం, శ్రేయస్సుపై ప్రభావం చూపుతుందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. పైన పేర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని, ప్రతిపాదిత ఎస్‌టిపి స్థానాన్ని పునఃపరిశీలించి, నివాసితుల అసౌకర్యాన్ని నివారించడానికి, వారి ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి దానిని ప్రత్యామ్నాయ నాన్-రెసిడెన్షియల్ ప్రాంతానికి మార్చమని నేను హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డ్ (హెచ్‌ఎండబ్ల్యూఎస్, ఎస్‌బి) మేనేజింగ్ డైరెక్టర్‌తో మాట్లాడు తాను అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ విషయంలో వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వట్టిమినపల్లిలో ఆర్మీ జవాన్ వెంకటరామిరెడ్డి అంత్యక్రియలు





- సైనిక లాంఛనాలతో తుది వీడుకోలు
- ఎమ్మెల్యే కాలే యాదయ్య నివాళి

**నవాబు పేట్ అక్టోబర్ 25( జనం సాక్షి)**
నవాబుపేట మండల పరిధిలోని వట్టిమీనపల్లి గ్రామానికి చెందిన మోముల వెంకట్రాంరెడ్డి గత 8. సంవత్సరాల నుండి ఆర్మీలో ప్రజల సేవ చేసుకుంటూ గత మూడు నెలల నుండి అనారోగ్యం వల్ల బాధపడుతుండేవాడు ఆర్మీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్నా వెంకట్రాంరెడ్డి దేశ సేవలో తరలించాలనుకున్న ఆయన కల మృత్యవి రూపంలో అర్ధాంతరంగా చెదిరిపోయింది. కన్నవారికి కట్టుకున్న వారికి పొట్టోడు శోకంలో నిలిచింది. వివరాలలోకి వెళితే వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని వట్టిమినపల్లి గ్రామానికి చెందిన మోముల వెంకట్రామ్ రెడ్డి శుక్రవారం చికిత్స పొందుతూ ఆర్మీ ఆస్పత్రిలో మృతి చెందిన సంఘటనను గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. శనివారం ఉదయం అంత క్రియలు ఏర్పాటుచేసిన సందర్భంగా. చేవెళ్లే ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరయ్యారు. ఈ అంత్యక్రియల కార్యక్రమానికి ఆర్మీ అధికారులు పూర్తిగా తమ అధికారంలోకి తీసుకొని అంత్యక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి ప్రభాకర్ రెడ్డి, గ్రామస్తుల ఆధ్వర్యంలో వెంకటరామి రెడ్డి అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ యొక్క అంత క్రియను సైనిక ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ప్రతి కల్లు దుకాణం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండా ఉండాలి

**ఎస్ఐ శైలజ**



**కోట్ పల్లి అక్టోబర్ 25(జనంసాక్షి):** కోట్ పల్లి మండలంలో ప్రభుత్వం నుండి అనుమతి పొందిన ప్రతి కల్లు దుకాణం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండా ఉండాలని ఎస్ఐ శైలజ అన్నారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కల్లు దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల కలుగు లాభాలను వారికి తెలియచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శైలజ మాట్లాడుతూ.....సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలలోని కల్లు దుకాణాల వల్ల ఎలాంటి సంఘటనలు జరిగిన, గ్రామంలో దొంగతనాలు జరిగిన వెంటనే సమాచారం తెలుసుకోవచ్చన్నారు. ఓ సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానం అన్నారు. లైసెన్స్ లు ఉంటేనే కల్లు విక్రయాలు చేయాలని, అటి దుకాణాలు వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఉండాలన్నారు.

# కొడంగల్‌లో పత్తి మిల్ ప్రారంభం



**కొడంగల్ అక్టోబర్ 25 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఎమ్మెస్ విజయ్ పత్తి మిల్లును కాడ అధికారి వెంకట్ రెడ్డి శనివారం నాడు ప్రారంభించారు. ఈరోజు నుంచి ఈ పత్తి మిల్లులో సిసిఐ ఆధ్వర్యంలో కొనుగోలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ మార్కెటింగ్ జెడిఏ మల్లేశం వికారాబాద్ జిల్లా ఎంఓ సారంగపాణి జిల్లా డిఏఓ రాజరత్నం ఏడిఏ శంకర్ నాయక్ ఏవో లావణ్య ఏఎంసీ చైర్మన్ అంబయ్య గౌడ్ మాజీ మండల అధ్యక్షుడు మదప్ప దేశముఖ పిఎసిఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా ఏఎంసి సెక్రెటరీ శ్రీనివాస్ మిల్లు యజమాని దత్తు వినోద్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఐ శైలజ జన్మదిన వేడుకలు



**కోట్ పల్లి అక్టోబర్ 25(జనంసాక్షి):** కోట్ పల్లి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శైలజ జన్మదిన సందర్భంగా కోట్ పల్లి మాజీ ఉపసర్పంచ్ జంగం సంగయ్య , మాజీ ఎంపీటీసీ సమ్మయ్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎస్ఐ శైలజ ను శాలువాతో సన్మానించి అనంతరం కేక్ కటింగ్ చేసిన తర్వాత జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రిటైల్ స్పార్క్ జాబ్ మేళాను అర్హులైనవారంతా సద్వినియోగం చేసుకోవాలి

- **బోడుప్పల్ మున్సిపల్ కమీషనర్ ఏ. శైలజ పిలుపు**

**బోడుప్పల్ అక్టోబర్ 25 (జనంసాక్షి):** బోడుప్పల్‌లో నివసిస్తున్న నిరుద్యోగులైన యువతీయువకులు రిటైల్ స్పార్క్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఏ. శైలజ పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా రిటైల్ స్పార్క్ సంస్థ ఆధ్వర్యంలో అజ్ఞా సొల్యూషన్స్, రైతు రక్షణ రూరల్ డెవలప్మెంట్ లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను కమీషనర్ శైలజ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. రిటైల్ స్పార్క్ సంస్థ జి. 10 మోడల్ యువతకు మంచి ఉపాధి అవకాశాలను అందిస్తుండటం వల్ల స్థానికంగా అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అనంతరం రిటైల్ స్పార్క్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. డి10 మోడల్ ద్వారా తెలంగాణ రాష్ట్ర సుస్థిర అభివృద్ధి (టిఎస్ డిజి) లక్ష్యాల సాధనకు చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఆ దిశగా సంస్థ రూపకల్పన చేసిన రిటైల్ వాట్సప్ బాట్ పరిష్కారం ద్వారా బోడుప్పల్. హైదరాబాద్ ప్రాంతాల్లో 50 మందికి పైగా నిరుద్యోగ యువత, మహిళలకు ఉపాధి కల్పించిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రైతులను నేరుగా వినియోగదారులతో కలిపి చేసి వారి ప్రాంతంలో ఉన్న చిన్న దుకాణదారులను డిజిటల్ విధానంలో అనుసంధానం చేయడం సంస్థ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ జాబ్ మేళాలో బోడుప్పల్ కమీషనర్ శైలజ. ఎంఈ సిఎంఏ అధికారి భార్గవిలు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకొని జి 10 మోడల్కు మద్దతు తెలిపారన్నారు. రిటైల్ స్పార్క్ వ్యవస్థాపకులు శ్రీస్రుంధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ మోడల్ ద్వారా రైతులకు లాభం చేకూర్చుడం, చిన్న దుకాణాలను బలోపేతం చేయడం. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడం ప్రధాన లక్ష్యమన్నారు. వచ్చే రెండు నెలల్లో 30 కమ్యూనిటీ స్పోక్ పర్సన్లు, ప్యాంకింగ్సార్డింగ్ సిబ్బంది. 20 డెలివరీ భాగస్వాములను నియమించాలనే సంకల్పంతో రైతులను ప్రోత్సహించడం. దుకాణాలను అభివృద్ధి చేయడం, వినియోగదారులకు లాభం చేకూర్చుడం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ముందుకు సాగుతుందన్నారు. ఎంపికనై వారికి నెలకు 15వేల రూపాయల జీతం అందించనున్నామని వెల్లడించారు. ఈ జాబ్ మేళా ఆదివారం కూడా కొనసాగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆక్షా సొల్యూషన్స్ వ్యవస్థాపకులు కీర్తన, రుత్విజ్. రైతు రక్షణ రూరల్ డెవలప్మెంట్ లిమిటెడ్ ప్రారంభకులు బైరిరెడ్డి. డైరెక్టర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ శాఖ అధికారులతో బ్లడ్ బ్యాంక్ కాలనీలో పర్యటించిన

- **కళ్లెం నవజీవన్ రెడ్డి**



**హయత్ నగర్, అక్టోబర్ 25 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్ లోని బ్లడ్ బ్యాంక్ కాలనీలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీ లోని పలు విధుల్లో త్రీఫేస్ కరెంట్ లేనందు వలన సరిపడ విద్యుత్ సదుపాయం లేకపోవడంతో తరచూ ఎలక్ట్రానిక్ పరికరాలు రిపేర్ అవుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ వెంటనే బ్లడ్ బ్యాంక్ కాలనీలో త్రీఫేస్ కరెంట్, అవసరమైనచోట్ల ఇంటర్నల్ పోల్స్ ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికను రూపొందించాలని విద్యుత్ శాఖ ఏ ఈ ఖాదర్ అలీ కి వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ సిబ్బంది, కాలనీ అధ్యక్షులు బానోత్ భాగ్య నాయక్, సంక్షేమ సంఘం సభ్యులు మురలీధర్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ ఎంఏ ఇంటర్నేషనల్ స్టడీస్ పరీక్షల తేదీలు ఖరారు



**ఓయూ అక్టోబర్ 25 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఏ ఇంటర్నేషనల్ స్టడీస్ పరీక్షల తేదీలను ఖరారు చేసినట్లు ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెగ్యులర్ పరీక్షలను నవ ంబర్ 6 నుంచి నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షల తేదీల పూర్తి వివరాలను ఉస్మానియా యూనివర్సిటీ అధికారిక వెబ్సైట్ www.osmania.ac.in కోరారు.

**కాప్రా (జనంసాక్షి) : ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.**

**ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి వ్యవసాయం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, పరమేశ్వర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.**



# డయాగ్నస్టిక్ సర్వీసులు పెంచాలని డిమాండ్

**ఉప్పల్ అక్టోబర్ 25 (జనంసాక్షి):** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవఖానాల పరిధిలో డయాగ్నస్టిక్ సర్వీసులు పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒక్కరోజు కనీసం కంప్లీట్ బ్లడ్ పిక్చర్ (CBP) రక్త పరీక్ష నిర్వహించకపోవడంపై ఆస్పత్రి అధికారులను ప్రశ్నిస్తున్నారు. కోరంటి హెడ్ డయాగ్నస్టిక్ సెంటర్ నుంచి తమ వద్దకు వాయల్స్ రాకపోవడంతోని ఈ సమస్య వస్తున్నట్లుగా డాక్టర్లు తెలుపుతున్నారు.

# సైనిక లాంచలానతో జవాన్ వెంకటరామిరెడ్డి అంత్యక్రియలు



**వికారాబాద్ అక్టోబర్ 25, (జనంసాక్షి):** దేశ సరిహద్దు జమ్ము కాశ్మీర్ లో విధినిర్వహణలో అనారోగ్యంతో అమరుడైన వెంకట్రాంరెడ్డి అంత్యక్రియలు శనివారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం వట్టిమినేపల్లి లో సైనిక లాంచలాలతో అంత్యక్రియలు నిర్వహించారు, సైనిక బలగాలు, మాజీ సైనికులు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ సైనికులు జిల్లా అధ్యక్షులు ఇ. యాదయ్య, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పెద్ద ఎత్తున హాజరై నివాళులు అర్పించారు.

# ఓయూ పోలీస్ స్టేషన్ ముందు స్థానికుల ఆందోళన

**ఓయూ అక్టోబర్ 25 ( జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ముందు శనివారం స్థానికులు ఆందోళనకు దిగారు. సీతాఫల్ మండి ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర పిట్టల బస్తీలోని ఓ బేకరీలో బీఫ్ బర్గర్ అమ్ముతున్నారని ఆందోళన చేపట్టారు. బేకరీపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. తెలియని కస్టమర్లు బర్గర్ తింటే పరిస్థితి ఏంటని వాపోయారు.



## అప్పాయిపల్లి (ఎరన్‌పల్లి) కెడిపి జేఏసీ
# గ్రామ కన్వీనర్ గా న్యాయవాది నరేందర్ సింగ్ ఏకగ్రీవంగా ఎన్నిక

- గ్రామాల వారిగ కమిటీ ఏర్పాటు లో భాగంగా నేడు అప్పాయపల్లిలో మొదటి గ్రామకమిటి ఎన్నిక
- రేపు మరిన్ని గ్రామాల్లో కమిటీ ల ఏర్పాటు
- గ్రూప్ సభ్యులు కలిసి రావాలి
- కెడిపి జెఏసి డిమాండ్



**కొడంగల్ అక్టోబర్ 25 (జనంసాక్షి):** కొడంగల్ మండలం అప్పాయిపల్లి (ఎరన్‌పల్లి)గ్రామంలో మెడికల్,వెటర్నరీ, నర్సింగ్,సమీకృత గురుకుల పాఠశాలలు ఎక్కడైతే శంకుస్థాపన చేశారో అక్కడే నిర్మించాలని కెడిపి జేఏసీ కో కన్వీనర్ ఎరన్ పల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అప్పాయిపల్లి (ఎరన్ పల్లి) నూతన కేడిపి గ్రామకమిటి జేఏసీ కన్వీనర్ గా న్యాయవాది నరేందర్ సింగ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సలహాదారులుగా దత్తు సింగ్, శివకుమార్ సింగ్, దేశభయ్ మల్లప్ప, మోతి సింగ్, కో కన్వీనర్స్ గా కిష్టప్ప, వెంకటప్ప,రవీందర్ గౌడ్, సభ్యులుగా అశోక్ గౌడ్, నారాయణ,బాలప్ప, లక్ష్మప్ప, హనుమంతు, బీరప్ప ను చెన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేడిపి జేఏసీ కో కన్వీనర్ ఎరన్ పల్లి శ్రీనివాస్, అప్పాయిపల్లి కన్వీనర్ నరేందర్ సింగ్ మాట్లాడుతూ మా గ్రామానికి కేటాయించిన మెడికల్, వెటర్నరీ నర్సింగ్ కళాశాలలను, పాత కొడంగల్ కు కేటాయించిన సమీకృత గురుకుల పాఠశాలలను ఇక్కడే నిర్మించాలని ఈ ప్రాంతం ఇప్పటికే చాలా వెనుకబడి ఉందని విద్యా, వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చి మీ వ్యక్తిగత స్వార్థం కోసం వేరే ప్రాంతాలకు తరలించడం సరైన పద్ధతి కాదని తెలియజేయడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం ఇక్కడే కళాశాల నిర్మించకపోతే పెద్ద ఎత్తున త్వరలోనే పాదయాత్ర కూడా ప్రారంభిస్తామని తెలియజేయడం జరిగింది.

## చేవెళ్లలో పోలీస్ కమాండ్
# కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన సైబరాబాద్ సీపి అవినాష్ మహంతి

- నేరాల అదుపు చేయడంలో సీసీ కెమెరాల పాత్రచాలా కీలకం



**చేవెళ్ల, అక్టోబరు 25 (జనంసాక్షి):** నేరాల అదుపు చేయడంలో సీసీ కెమెరాల పాత్రచాలా కీలకంగా ఉపయోగపడుతాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు. శనివారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో కేసుల వారీగా వివరాలను, రికార్డులను స్వయంగా పరిశీలించి పోలీస్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని, మండలంలోని 20 గ్రామాలతో పాటు పోలీస్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన 551 సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ ను రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ రావు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి కమిషనర్ అవినాష్ మహంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...చేవెళ్ల మండలంలోని అన్ని గ్రామాలతోపాటు ప్రధాన రోడ్లు, ప్రధాన చౌరస్తాలు, చిన్న, పెద్ద కెమెరాలు ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సీసీ కెమెరాలతో దొంగతనాల కేసులను తొందరగా చేదించేందుకు పోలీసులకు దోహదపడుతుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు దోహదపడిన స్థానిక నాయకులను, పోలీస్ ల కృషిని అభినందిస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్లో కేసుల వారీగా రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. చేవెళ్ల ప్రాంతంలో అధికంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేకంగా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు ఆన్లైన్లో డబ్బులు అధికంగా వస్తాయని ఆశతో ఆన్లైన్ గేమ్ లు ఆడి డబ్బులు పోగొట్టుకోవద్దని వారు సూచించారు. ముఖ్యంగా ఆన్లైన్ మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. 2024 సంవత్సరంలో సైబరాబాద్ పరిధిలో మొత్తం 13 వేల సైబర్ కేసులు నమోదు కాగా ఇందులో 780 కోట్ల డబ్బులు ప్రజలు ఆన్లైన్ లో మోసపోయారన్నారని పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంతో2024 కంటే 2025లో సైబర్ క్రైమ్ కేసులు 25 శాతానికి తగ్గాయని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారిపై నిత్యం ట్రాఫిక్ పెరిగిందన్నారు. రోడ్డు పనులు అనివార్య కారణాల వల్ల ఆలస్యం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదల్లో చాలా వరకు ద్విచక్ర వాహనాలు ప్రమాదాల భారీన పడి చనిపోతున్నారని వాపోయారు. రోడ్డు ప్రమాదాలను నివరణలో భాగంగా రోడ్డు మధ్యలో బోల్డ్ గార్డులు ఏర్పాటు చేస్తామన్నారు. పోలీస్టేషన్ కు వచ్చిన ఫిర్యాదును ముందుగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. చేవెళ్ల పోలీస్ పనితీరు బాగుందని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్, చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, డీఐ సీఐ ఉపేందర్, ఎస్సైలు వనం శిరీష, సంతోష్ రెడ్డి, శిరీష, తేజశ్రీ, ఎస్సై బుగ్గయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హెూప్ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం

### ఎస్బిఐ ఏజీఎం విజయ లక్ష్మి



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (జనంసాక్షి) :** చందానగర్ ప్రాంతంలో హెూప్ ఫౌండేషన్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయ కమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 155 వ అన్న వితరణ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మాట్లాడారు. గత 154 వారాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వేలాదిమంది అన్నార్తులకు శుద్భాధను తొలగిస్తున్న అపూర్వ సేవా కార్యక్రమంగా 155వ వారం అన్న వితరణ కార్యక్రమాన్ని ఆమె అభివర్ణించారు. కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ప్రజలు అధిక సంఖ్యలో అన్నవితరణ కార్యక్రమానికి హాజరు కావడం పట్ల వారు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు భారీ వర్షంతో తడుస్తూనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమ న్నారు. తెలిపారు. అనేక సేవకార్యక్రమాలను కొనసాగిస్తున్న హెూప్ ఫౌండేషన్ చర్మన్ కొండా విజయకుమార్ తోపాటు సభ్యులనుకూడా ఏజీఎం ఎం విజయలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 25 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నంలోని శ్రీ చైతన్య పాఠశాలపై దర్యాప్తు చేసి చర్యల తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హా మీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని శనివారం కలిసి ఇబ్రహీంపట్నం లోని వివాదాస్పద శ్రీ చైతన్య పాఠశాలపై భూముల పరిరక్షణ సమితి సభ్యులు మోలుగు శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఉన్న పాఠశాలని తక్షణమే సిస్ చేయాలని గత నెలలో జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు ఉత్తర్వులు జారీ చేసిన నేటికీ ఇలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చానని శ్రీనివాస్ తెలిపారు. ఏదైనా చిన్న ప్రమాదం జరిగిన వందల సంఖ్యలో పిల్లల ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ఇట్టి పాఠశాలని సందర్శించి పిల్లల ప్రాణాలని కాపాడాలని ఫిర్యాదు చేశారు. బెంగుళూరు బస్సు ఘటనని ఉదాహరణగా చేసుకొని తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరిం చాలని కలెక్టర్ ని విజ్ఞప్తి చేశానని తెలిపారు. మండల ఎంఈఓ హీర్యానాయక్ స్థానిక శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేయడం పలు అనుమానాలకు తావిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య పాఠశాలపై దర్యాప్తు చేసి చెట్టరీత్య తగు చర్యల తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.

## విద్యార్థుల కోసం బస్సును నడపండి



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 25 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న మాదాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు రోజూ కిలో మీటర్ల దూరం ప్రయా ణించి వస్తున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఎలిమినేడు గ్రామానికి చెందిన పలువురు స్థానిక ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజేష్‌కు గ్రామస్తుల తరపున వినతిపత్రం అందజేసారు. ఎలిమినేడులో చదువుకుంటున్న విద్యార్థుల సౌకర్యార్థం మాదాపూర్ వరకు బస్సును నడపాలని కోరారు. ఈ వినతి పత్రాన్ని స్వీకరిం చిన రాజేష్ విద్యార్థుల భవిష్యత్తు పట్ల సానుకూల దృక్పథంతో స్పందించారు. “విద్యార్థులు సురక్షితంగా, సమయానికి పాఠశాలకు చేరుకోవాలన్నది మా బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకుడు బజారు బిక్షపతి, విద్యార్థి సంఘం నాయకులు విజయందర్ గట్టు, పీహెచ్డీ స్కాలర్ పొగాకు అరవింద్, అలంపల్లి చంద్రశేఖర్ తదితరులు డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బజారు భిక్షపతి మాట్లాడుతూ.. గ్రామీణ విద్యార్థులు చదువుకు రవాణా సమస్య కావద్దనేది మా ఉద్దేశం. అందుకే అధికారులను కలిసి సమస్య తీవ్రతను తెలియజేశాం. సాను కూలంగా స్పందించారు.. అని అన్నారు. ఇలా చేస్తే.. గ్రామీణ విద్యా వికాసంలో ఆర్టీసీ బాధ్యతాయుత పాత్ర పోషిస్తోందని అభిప్రాయపడ్డారు.

## ఎన్నో ఏళ్ల సమస్యకు తెర

- డ్రైనేజీ నిర్మించి సమస్యకు పరిష్కారం చూపాలి : హైకోర్టు

**కాప్రా, అక్టోబర్ 25 (జనంసాక్షి) :** కాప్రా డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడలోని జనప్రియ సిల్వర్ క్రెస్ట్ వాసుల దీర్ఘకాలిక సమస్యకు కోర్టు పరిష్కారం చూపింది. ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్న దాదాపు 800 మందికి కోర్టు ఉత్తర్వులతో ఊరట లభించింది. గత మూడు సంవత్సరాలుగా సరిహద్దులోని శివ సాయి ఎన్ క్లేవ్ నుండి జనప్రియ సిల్వర్ క్రెస్ట్ మీదుగా పారుతున్న డ్రైనేజీ వల్ల రోగాలు బారిన పడుతున్నామని, డ్రైనేజీ నిర్మించి సమస్యకు పరిష్కారం చూపించాలని జనప్రియ సిల్వర్ క్రెస్ట్ వాసులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్న లాభం లేకుండా పోయింది. దీంతో సదరు సమస్యను హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన సామాజిక కోణంతో సమస్యకు పరిష్కారం చూపించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై హైకోర్టులో కేసు వేసి ఎన్నో ఏళ్లగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు రెండు వారాలలోపు పరిష్కారం చూపించారు. సంబంధిత అధికారులు నూతన డ్రైనేజీ నిర్మించి సమస్యకు పరిష్కారం చూపాలని హైకోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చారు. ఈ సమస్యపై కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్న సొసైటీ సభ్యులు రజిత, విపణి, కిరణ్, వేణుగోపాల్ తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

